జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్
మంగళవారం | 14 | జనవరి | 2025 ◆ పేజీలు : 5

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల మారుమూల గిరిజన ప్రాంతాల్లో పర్యటన



**కడెం, జనవరి 13 (ప్రజాజ్యోతి)**

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజలు జాగ్రత్తలు తప్పక పాటించాలని, నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల సూచించారు. సోమవారం కడెం మండలంలోని మారుమూల గిరిజన గ్రామలైన గంగాపూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లో ఎస్పీ జాన కి షర్మిల పర్యటించి గిరిజన ప్రజలకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల పట్ల అవగాహన క ల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని

మిగతా 2 లో...

సర్పంచ్ ఎన్నికల వేళ జిల్లాలో పోటీ చేయాలనుకున్న సర్పంచ్ అభ్యర్థులలో సందిగ్ధం మొదలైంది. ప్రధానంగా ఈ మధ్యే ప్రభుత్వం బీసీ గణన పూర్తి చేసి, రిజర్వేషన్ మార్పు కోసం అన్ని చర్యలు తీసుకుంది. కానీ ఇంకా రిజర్వేషన్ లు అనౌన్స్ చేయలేదు. దాంతో గ్రామంలో రిజర్వేషన్ ఏది వస్తుందో క్లారిటీ లేక చాలామంది కన్ఫ్యూజన్ లో ఉన్నారు. రిజర్వేషన్ అనౌన్సమెంట్ ఎప్పుడెప్పుడా అని వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ఇలాంటి సమయంలో అధికార పార్టీకి చెందిన చాలామంది సర్పంచ్ అభ్యర్థులు మరింత సందిగ్ధం, భయంలో ఉన్నారు.




# సర్పంచ్ ఎన్నికల వేళ...
# సందిగ్ధంలో?
## అధికార పార్టీ నేతలు

◆ బెల్లంపల్లి, ప్రజాజ్యోతి

2 లో..





## జంగుబాయి ఆలయాన్ని సందర్శించిన మంత్రి సీతక్క, బోరంచు శ్రీకాంత్ రెడ్డి

### ఘనంగా స్వాగతం పలికిన గిరిజనులు

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 13, (ప్రజాజ్యోతి)**

ఉమ్మడి జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభి వృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కెరమెరి మండలం మహరాజ్ గూడ అడవుల్లోని ఆదివాసీల ఆరాధ్య దైవం జంగుబాయి అమ్మవారి క్షేత్రాన్ని సోమవారం దర్శించుకున్నారు. కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటిసారి మంత్రి సీతక్క జంగుబాయి అమ్మవారి వద్దకు రావడంతో ఆదివాసీ గిరిజనులు తమ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం, డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆదివాసీ, గిరిజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సహకరిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. అంతకుముందు జోడేఘాట్ లో

మిగతా 2 లో...

## భారీ సంఖ్యలో యువతి, యువకులు "యంగ్ ఇండియా కే బోల్" పోటీలలో భాగస్వాములు కావాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

### యంగ్ ఇండియా కే బోల్ పోస్టర్లను విడుదల



2 లో...



# కలం కార్మిక...
# మేలుకో...
## హక్కులకై పోరాడు..

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జనవరి 13 ప్రజా జ్యోతి**

ప్రజల కోసం ప్రజా గలమై ప్రత్యేక అక్షర పోరాటాలతో ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియపరుస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం ముందు ఉంచే ప్రయత్నం మే కాకుండా అనగారిన ప్రజలలో చైతన్యాలు నింపుతూ తమ సమస్యలను తమ హక్కులకై పోరాట స్ఫూర్తిని నింపే కార్మికుడే కలం కార్మికుడు ప్రభుత్వాలు మారిన కలం కార్మికుని తల రాత మారధాయే ప్రభుత్వాలు కార్మికుల పై కక్ష పూరిత కుట్రలను ఎండగట్టుతు తమ హక్కులకై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది ప్రభుత్వాలు కలం కార్మికులకు ఇచ్చే గుర్తింపు కార్డు జారీలో అవినీతి పని చేసే కార్మికునికి కాకుండా పత్రికతో సంబంధం లేకున్నా వ్యక్తులకు అక్రేషన్ కార్డు అందడంతో

మిగతా 2 లో...



## బీజేవైఎం ఆధ్వర్యంలో చిన్నారులు గాలిపటాలు ఎగరవేశారు



**బెల్లంపల్లి, జనవరి 14(ప్రజాజ్యోతి )**

కిష్టంపేట తాండూర్ బస్టాండ్ ఏరియాలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువకులు, పిల్లలు అందరూ గాలిపటాలు ఎగరవేసి ఆనంద కోలాహలంలోకీవెళ్లి వారందరూ వర్షం వ్యక్తం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు మామిడి విగ్నేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దుర్గా చరణ్, 118 బూత్ అధ్యక్షులు ఏముర్ల ప్రవీణ్, 137 బూత్ అధ్యక్షులు జాడి ప్రశాంత్, సాయికుమార్, కౌశిక్, సతీష్, జేశ్వంత్, నిహళ్, లక్కీ, అఖిల్, సాయి వదన్, మరియు పిల్లలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో జరిగిన సమావేశానికి తరలివెళ్లిన నాయకులు



**నస్పూర్, జనవరి 13 (ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎండి షబ్బీర్ అలీ ప్రభుత్వ సలహాదారులు మరియు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజుద్దీన్, ఎమ్మెల్సీ కోదండరాం ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశానికి మంచిర్యాల జిల్లా తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి ముతిఉళ్ల ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి యూసుఫ్, ఉపాధ్యక్షులు అబూబకర్, షేక్ మోయిజ్ కోశాధికారి ఎం.డి షేహతాజ్, ప్రచార కార్యదర్శి సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**జన్నారం, జనవరి 13 (ప్రజా జ్యోతి )**



జన్నారం మండలం పొనకల్ పట్టణ శివారులోని ఆంధ్రకాలనీ వద్ద ప్రధాన రహదారిపై త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఈరోజు ఉదయం జన్నారం పట్టణం నుండి ఇందన్ పల్లి వైపు వెళ్తున్న ఆటోను వెనుక నుండి వస్తున్న నిర్మల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఓవర్ టేక్ చేయబోయి ఆటోను ఢీకొంది. దీంతో ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్నవారు గాయపడడంతో చికిత్స నిమిత్తం వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి... )

నేరాలను నియంత్రించేందుకు ప్రజలు తప్పనిసరి గా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గుర్తు తెలియని వెబ్ లింకులు, కానీ మెసేజ్ కు కానీ స్పందించి వ్యక్తిగత వివరాలు ఏ మాత్రం ఇవ్వవద్దని, అలాగే గిరిజన గ్రామాల్లో గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. అనంతరం కడెం ప్రాజెక్టులో తెలంగాణ టూరిజం వారు ఏర్పాటుచేసిన బోట్ లో ఎస్పీ తన కుటుంబ సభ్యులతో కలిసి పర్యటించి ప్రాజెక్టు ప్రకృతి అందాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్పి రాజేష్ మీనన్, సిఐ సైదా రావు, ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల వేళ...సందిగ్ధంలో అధికార పార్టీ నేతలు..!

**బెల్లంపల్లి, జనవరి 13(ప్రజాజ్యోతి )**

ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారెంటీలలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా, రూ.500 కె గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లాంటివి ప్రభుత్వం అమలు చేస్తుంది. కానీ చేయూతతో భాగంగా నెలవారి పింఛను రూ.4000 కు పెంచడం, రైతు భరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15000 ఇస్తామని చెప్పి, ఇప్పుడు రూ.12000 ఇస్తాం అని ప్రకటించినప్పటికీ ఇంకా ఇవ్వకపోవడం, రూ.2 లక్షలు ఉన్నవారికి ఇంకా పూర్తిగా రుణమాఫీ చేయకపోవడం, మహాలక్ష్మి కింద ప్రతి మహిళలకు రూ.2500 ఆర్థిక సహాయం తో పాటు యువ వికాసం, విద్యా భరోసా కార్డులు ఇవ్వలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే హామీలు ఇంకా నెరవేరాల్సి ఉంది. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పరిస్థితి చూస్తుంటే ఈ పథకాలు ఇప్పట్లో అమలు అయ్యేలా కనిపించడం లేదనే చర్చ నడుస్తోంది. పైగా గ్రామాలు కూడా అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడి పోతున్నాయి. గ్రామాల్లో కనీసం శానిటేషన్ పనులు చేయించాలి అన్న నిధులు లేని దీన స్థితిలో గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దీంతో ప్రజల దగ్గరకు వెళ్ళాలి అంటేనే మొహం చూపించలేని పరిస్థితి ఉందని అధికార పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజానికి ప్రభుత్వం దగ్గర నిధుల కొరత కారణంగానే ఈ సమస్య వచ్చింది. ఈ సమస్యకు ప్రధాన కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాన కారణం అని అధికార పార్టీ నేతలు ప్రచారం చేస్తున్నా, గ్రామాల్లో ఓటు వేసే ప్రజలకు అవ్వన్నీ అవసరం లేదు. అధికార పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని వ్యతిరేకత ప్రజల్లో చాలానే ఉందని చెప్పక తప్పదు. నిజానికి సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కంటే వ్యక్తిని చూసి ఓటు వేస్తారు. గుర్తులు కూడా పార్టీ గుర్తులు కాకుండా ఇండిపెండెంట్ గుర్తులను కేటాయిస్తారు. అయినప్పటికీ గెలుపు ఓటమిలో పార్టీ అనేది కూడా కీలకంగా పనిచేస్తుంది. అందుకే సర్పంచ్ ఎన్నికల వరకు పార్టీ పేరు చెప్పుకొని ఎన్నికల్లోకి వెళ్లాలా..? లేక సొంతంగా ఎన్నికల బరిలో దిగాలా అనే సందిగ్ధం నెలకొంది.

### రిజర్వేషన్ కన్ఫ్యూజన్ కు తెరపడేది ఎప్పుడు..?

బీసీ గణన పూర్తి అయ్యాకే సర్పంచ్ తో పాటు స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం ఎన్నికలను ఏడాది పోస్టుపోన్ చేసింది. ఈ నెల చివరినాటికి ఎన్నికల ప్రకటన రావడం, ఫిబ్రవరి 3వ వారంలోపే ఎన్నికలు పూర్తి చేస్తారని తెలుస్తుంది. సమయం దగ్గర పెడుతున్నా రిజర్వేషన్లు ఇంకా ప్రకటించలేదు. దాంతో రాష్ట్రం మొత్తం నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసిన ఎన్నికల వేడి కనిపించడం లేదు. ఇలాంటి సమయంలో సంక్రాంతి పండుగ రావడం, హైదరాబాద్ తో పాటు ఇతర ప్రాంతాలు, దేశాల్లో నివసిస్తున్న ప్రజలు సైతం పల్లె బాట పట్టారు. దీంతో ఏ నలుగురు కలిసిన రిజర్వేషన్ ఏమి వస్తుందా..? అనే చర్చ నడుస్తోంది. కుల గణన ప్రకారం మా గ్రామంలో మా కులానికే రిజర్వేషన్ వస్తుందని ఆశావాహులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. రిజర్వేషన్ పట్ల ఎంత నమ్మకంగా ఉన్నప్పటికీ కన్ఫ్యూజన్ మాత్రం అలాగే ఉంది. ఇది క్లియర్ అయ్యేకే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జోష్ వచ్చేలా కనిపిస్తుంది. ఇదిలా ఉంటే సాధారణంగా సర్పంచ్ ఎన్నికలు పూర్తి అయ్యాకే, స్థానిక సంస్థలైన జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు ఉంటాయి. కానీ ఈసారి మాత్రం సర్పంచ్ ఎన్నికలకంటే ముందే జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు ఉంటాయన్న ప్రచారం కూడా గ్రామాలలో జోరుగా సాగుతుంది. ఈ ప్రశ్నలకు తెరపడాలి అంటే ఎన్నికల ప్రకటన వచ్చేవరకు ఆగాల్సిందే.

## కలం కార్మిక మేలుకో ...

(మొదటి పేజీ తరువాయి... )

ఆగమైపోతున్న కలం కార్మికుల జీవితాలు ప్రభుత్వం ఇప్పటికైనా పునర్ ఆలోచించి అక్రిడేషన్ రెన్యువల్ పద్ధతిని తక్షణమే రద్దుచేసి ప్రస్తుతం పని చేస్తున్న కలం కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది ప్రస్తుతం రెన్యువల్ పద్ధతితో రెన్యూవల్ చేయడంతో ఆయా పత్రికల్లో పని చేసే కార్మికులు వేరే వేరే పత్రికల్లో పని చేయడంతో అక్రిడేషన్ కు పత్రికకు సంబంధం లేకుండా అక్కడేషన్ జారీ చేయడంతో ప్రస్తుతం పత్రికల్లో పని చేస్తున్నా వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ప్రభుత్వం తక్షణమే ఆలోచించి పత్రికకు సంబంధం లేని అకటేషన్లను వెంటనే రద్దుచేసి వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది కొందరు ఇదే అణువుగా అక్రమ అక్రిడేషన్లు పొందుతూ అవినీతిపరులకు అండగా నిలిచి అభివృద్ధి అమాంతం మింగేస్తున్న వైనం పత్రికకు సంబంధం లేకుండా అక్రమ అక్రిడేషన్ పొందిన వారిపై చట్టపర చర్యలు చేపడుతూ ప్రస్తుతం పత్రికల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది కలం కార్మికమా మేలుకో ప్రభుత్వాల మోసాలను తెలుసుకో పత్రికకు సంబంధం లేకుండా అక్రిడేషన్ పొందడంతో రెన్యువల్ పరంపరం కొనసాగించడంతో అన్యాయమవుతున్న కలం కార్మికుల జీవితాలు తమ హక్కులకై పోరాటం చేయాల్సి అవసరం ఉన్నప్పటికీ పోరు బాట కనిపించని దౌర్భాగ్య స్థితిలో కలం కార్మికుల పరిస్థితి నూతన ప్రభుత్వం అక్రిడేషన్ రెన్యువల్ పద్ధతిని తక్షణమే రద్దుచేసి ప్రస్తుతం పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు నూతన గుర్తింపు కార్డులు మంజూరు చేసి కలం కార్మికులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జంగు బాయి ఆలయాన్ని సందర్శించిన మంత్రి సీతక్క, బోరంచు శ్రీకాంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి... )

పర్యటించిన మంత్రి రూ. 4 కోట్ల 95 లక్షల నిధులతో టూరిజం ప్రాజెక్టు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క, ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, వెడ్మ బొజ్జు, జిసిసి చైర్మన్ కొట్నాక తిరుపతి, కొమురం భీం ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, నిర్మల్ గ్రంథాలయ చైర్మన్ అంజుమాన్, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యామ్ నాయక్, మాజీ ఎంపి సోయం బాపురావ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదా రంగనాధుల కళ్యాణం



**రామకృష్ణాపూర్, జనవరి 13(ప్రజాజ్యోతి ):**

రామకృష్ణాపూర్ పట్టణంలోని అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదారంగనాథుల కల్యాణ మహోత్సవం సోమవారం వేద పండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా గోదారంగనాథుల ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టించి మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ భక్తుల గోవింద నామస్మరణతో అమ్మవారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందే ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలు, ఆభరణాలతో దివ్యమనోహరంగా అలకరించి కల్యాణ వేదికపై ఆసినులను చేశారు. అనంతరం అర్చక స్వాములు కర్ణాకర్ చారి, రాకేష్ చారి, కార్తీకచార్యులు ఆధ్వర్యంలో కల్యాణ తంతును నడిపించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిరణ్ (డివైసిఎంవో) గోదావరిఖని, వీరారెడ్డి (డీజిఎం) ఎస్.ఎన్.పి .సి గోదావరిఖని, రామ్మోహన్ రావు (డివైజియం) రెస్క్యూ ఆర్కెపి, చంద్రమౌళి (ఎస్.ఈ. ఈ.ఎన్.ఎం) సిపిస్పి, ఎస్ఆర్పి, కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భారీ సంఖ్యలో యువతి, యువకులు "యంగ్ ఇండియా కే బోల్ " పోటీలలో భాగస్వాములు కావాలి

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 13, (ప్రజా జ్యోతి )**

దేశవ్యాప్తంగా యువతి, యువతను మేలుకొల్పి, పేదల పక్షాన ప్రశ్నించే గొంతుకలనూ తయారు చేయడమే "యంగ్ ఇండియా కే బోల్ " కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూరు మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులతో కలసి యంగ్ ఇండియా కే బోల్ సీజన్ – 5 కి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న యువతను పేద ప్రజల పక్షాన పోరాటం చేయడంలో భాగంగా యంగ్ ఇండియా కే సీజన్ – 5 ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సమస్యల పరిష్కారంలో యువత ముందు వరుసలో ఉండాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలనుకునే యువతి, యువకులు గూగుల్ లో లింక్ అందుబాటులో ఉందని, అందులో వివరాలను పొందుపరిచే భాగస్వాములు కావచ్చన్నారు. గెలుపొందిన వారికి నగదు బహుమతుల ప్రధానం ఉంటుందని తెలిపారు. ఇందులో గెలిచిన వారికీ ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధిగా నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సమరసింహారెడ్డి, ఖానాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అరికిళ్ల పరమేశ్వర్, నిర్మల్ నియోజక వర్గ అధ్యక్షుడు హర్షద్, ఉట్నూర్ మండల అధ్యక్షుడు తిగుట్ల రాజ్ కుమార్, ఇంద్రవెల్లి మండల అధ్యక్షుడు ఇమ్రాన్, కడెం మండల అధ్యక్షుడు రెంకల శ్రీను, జన్నారం మండల అధ్యక్షుడు గణేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గొర్రె మృతి

- దన్నూరు బి గ్రామంలో వీధి కుక్కల స్వైర విహారం
- ప్రభుత్వం అధికారులు ఆదుకోవాలి
- గ్రామంలో కుక్కలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలి
- రేపటి రోజు పిల్లలపై దాడి చేస్తే ఎవరు బాధ్యులు
- భయాందోళనకు గురవుతున్న గ్రామ ప్రజలు

**బోథ్, జనవరి 13 (ప్రజా జ్యోతి )**

బోథ్ మండలంలోని ధన్నూరు బి గ్రామానికి చెందిన షేక్ పెద్ద మోహినుద్దీన్ కు చెందిన గొర్రెను కుక్కల గుంపు దాడి చేయడంతో మృతి చెందింది. దీంతో కన్నీరు మున్నీరవుతు లబోదిబోమంటున్న బాధితు డు. ఈ సందర్భంగా బాధితుని వివరాల ప్రకారం మృతిచెందిన గొర్రె విలువ సుమారుగా 12 వేల వరకు ఉంటుందని తెలిపారు. సంబంధిత అధికారులు బాధితునికి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామంలో కుక్కల బెడద అధికంగా ఉందని ఎక్కడపడితే అక్కడ స్వైర విహారం చేస్తూ సంచరిస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నేడు గొర్రె పైదాడి రేపటి రోజు మనుషులు చిన్నపిల్లల పైన కూడా దాడి జరిగితే దానికి ఎవరు బాధ్యులు అని స్థానిక కాలనీవాసులు అనుమానాన్ని వ్యక్తం చేస్తూ ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండాలంటే. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు గ్రామపంచాయతీ వారు కుక్కల నియంత్రణ పరంగా చర్యలు తీసుకోవాలని వాటిని అరికట్టాలని కోరుతున్నారు. కుక్కల స్వైర విహారాన్ని అరికట్టని గ్రామపంచాయతీ అధికారులు. మీ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం ఒక గొర్రె మృతి. అధికారులు చొరవ తీసుకోవాలి. బాధితునికి న్యాయం చేయాలి అని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు. ముఖ్యంగా కుక్కల గుంపు ఎక్కడబడితే అక్కడ గ్రామంలో స్వైర విహారం చేస్తూ సంచరించడంతో పాటుగా మనుషుల పైన దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నాయని



భయాందోళనకు వ్యక్తపరుస్తున్న గ్రామస్తులు.

**బోథ్ ఎంపీడీవో ఎల్ .రమేష్**

ఈ విషయమై బోథ్ ఎంపీడీవోను ప్రజా జ్యోతి వివరణ కోరగా అతి త్వరలోనే కుక్కల్ని పట్టి బంధించే వ్యక్తులను ఆంధ్ర రాష్ట్రం నుండి రప్పించనున్నట్లు తెలిపారు. వాటిని నియంత్రించడానికి సరియైన చర్యలను తీసుకోవడం జరుగుతుంది. బాధితునికి తమ శాఖ తరపున జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు ప్రభుత్వానికి నివేదికను పంపిస్తామని తెలియజేశారు.

# వృద్ధులకు దుప్పట్లు, విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**బోథ్, జనవరి 13 (ప్రజా జ్యోతి )**



సొనాల మండలంలోని మామిడిగూడ, గొల్లాపూర్, పార్డి కె గ్రామాల్లో తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు తుల అరుణ్ కుమార్, బోథ్ ఎస్సై ఎల్.ప్రవీణ్ కుమార్ తో కలిసి సోమవారం వృద్ధులకు దుప్పట్లు విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో సొసైటీ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం తుల అరుణ్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో సొసైటీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై రాజశేఖర్ రెడ్డి, గ్రామాల పటేల్ లు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కర్పూర మకరజ్యోతి దర్శనం

**నిర్మల్ అర్బన్ జనవరి 13 (ప్రజాజ్యోతి )**



సోన్ మండలం కడ్తాల్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయం కర్పూర మకర జ్యోతి దర్శనానికి ముస్తాబయింది. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పరిధిలోనే మొదటి అయ్యప్ప ఆలయం అయిన ఇక్కడ శబరిమలై ఆలయం తరహాలోనే పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ గురు స్వామి నర్సారెడ్డి తెలిపారు. మంగళ వారం సంక్రాంతి సంబరాలు ఉంటాయన్నారు. ఉదయం స్వామి వారి సుప్రభాత సేవ అనంతరం విశేషాలంకరణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

# వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**పలు పల్లెల్లో పేదలకు దుప్పట్లు, పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేసిన తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ**





**బజార్‌హత్నూర్, జనవరి 13, ప్రజా జ్యోతి**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని పలు పల్లెల్లో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన సొనాల మండల కేంద్ర నివాసి, ఏ ఐ సీసీ విచార్ విభాగ్ &తెలంగాణ స్టేట్ కన్వీనర్ అయిన తుల అరుణ్ కుమార్ ఆయన తండ్రి అయిన తుల సుభాష్ పేర స్థాపితం ఐన తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సోమవారం పేదవయసు అయిన వృద్ధులకు చలికి కప్పుకొనే రగ్గులు (దుప్పట్లు ),పిల్లలకు నోట్ పుస్తకాలు, పెన్నులు ఆయా గ్రామాల పటేల్ల చేతుల మీదుగా పంపిణీ చేయించారు. బజార్ హత్నూర్ మండల పరిదిలోని చింతకర్ర, కొత్తగూడ, అందుగూడ గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల వారు వారి గ్రామాలకు సంబందించిన సమస్యలు అరుణ్ కుమార్ ద్రుష్టికి తెచ్చారు. కాంగ్రెస్ లో మంచి పలుకు బడి ఉంది కనుక మా గ్రామాల సమస్య లు ప్రభుత్వం దృష్టిలో కి తీసుకెళ్లి తీర్చాలని కోరారు. ప్రధానంగా రోడ్లు, నివాస గృహాలు, తాగు నీరు సమస్యలు ఉన్నవని విన్నపం చేశారు. చిన్న హత్నూర్ నుంచి మహారాష్ట్ర సరి హద్దు గ్రామం అయిన రాంపూర్ వరకు రోడ్డు సౌకర్యం కోసం కృషి చేయాలనీ కొందరు కోరారు. కేవలం నాలుగు కిలోమీటర్లు దూరం మాత్రమే ఉంటుంది. ఇప్పటికే బండ్ల బాట ఉందని ఈ మార్గం చేయిస్తే మహా రాష్ట్రం లోని ప్రధాన పట్టణం కు రహదారి ఏర్పడి సత్సంబంధాలు కలుగు నని తెలిపారు. సమస్య లు రేపర్సెంటేషన్ ఇవ్వండని వాటిని పరిస్కారం కోసం కృషి చేస్తానని అరుణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కన్వీనర్ జల్కె పాండురంగ్, బోథ్ మార్కెట్ డైరెక్టర్ పోరెడ్డి నారాయణ, యూత్ కాంగ్రెస్ మండల్ ప్రెసిడెంట్ కానిందే దినేష్ కుమార్ గవ్వల దేవేందర్, బత్తిని కిషన్, కళ్లెం విట్టల్, మల్లెపూల విజయ్, పలువురు కాంగ్రెస్ సీనియర్, జూనియర్, వివిధ పదవులలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

**ముఖ్య అతిథిగా హాజరైన దివ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్**

**కబడ్డీ బహుమతులు అందించేవారు**

**నార్నూర్, జనవరి 13(ప్రజా జ్యోతీ )**

దీక్ష గురు ప్రేమ్ సింగ్ మహారాజ్ చేతుల మీదుగా బహుమతి అందజేశారు క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ అన్నారు. నార్నూర్ మండలంలోని కొత్తపల్లి దీక్ష భూమి జాతర 46 గురు కృప దినోత్సవం గ్రామంలో దివ్యశ్రీ ఫౌండేషన్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలోని నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ పోటీల్లో దివ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ బహుమతులు ప్రథమ స్థానంలో నిలిచిన శ్యామ్ నాయక్ తండా 21001 వేలు, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బహుమతులు ద్వితీయ స్థానంలో నిలిచిన లోకారి జట్టుకు రూ. 11001 వేలు, బహుమతిగా దీక్ష గురు ప్రేమ్ సింగ్ మహారాజ్ దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధరావత్ ప్రవీణ్ నాయక్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ధరావత్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ... క్రీడల్లో పాల్గొనడం వల్ల ఆత్మస్థైర్యం, వ్యక్తిత్వం పెంపొందుతాయన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.



# జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు బజార్ హత్నూర్ పోలీస్

**డ్రైవర్లు జాగ్రత్త వహించండి**

**ప్రయాణికులకు గమ్మే స్థలానికి**

**సురక్షితంగా చేర్చండి ఎస్ ఐ అప్పారావ్**

**బజార్‌హత్నూర్, జనవరి13, ప్రజా జ్యోతి**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని పాత బస్సు స్టాండ్ చౌరస్తాలో సోమవారం రోజు బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ అప్పారావు మాట్లాడుతూ, వాహనాలు నడిపే వాహన చోదకులు అట్లే వాటిలో ప్రయాణం చేసే ప్రయాణీకులు జాగ్రత్త లు పరించి ప్రయాణం చేయాలని కోరారు. 1వతేదీ జనవరి నుంచి 31వ తేదీ వరకు రోడ్డు భద్రతా మాసోత్సవం లో భాగంగా రవాణా శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమంలు చేపట్టి ప్రజలకు ఈ అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. బస్సుల్లో ప్రయాణం సురక్షితమని, అట్లని అత్యంత అవసరం అయితే ఆటోల్లో వెళ్ళాల్సి వస్తే జాగ్రత్తగా ఉండాలన్నారు. డ్రైవర్ ఎలా ఉన్నడు. లైసెన్సు ఉందా లేదా వాటిని చూసుకొని వెళ్ళాలి అని అన్నారు. ఇటీవల దేగామ వద్ద ఆటో బోల్తా పడి ప్రాణ నష్టం జరిగింది. ప్రజలు సహనంతో ఉండి ముందుకు




పోవాలని సూచించారు. ఇదే కాకుండా ఈ రోజులలో సైబర్ నేరాలు కూడా జరుగుతున్నవి వాటి పట్ల కూడా తగు విదంగా మసలు కోవాలని తెలిపారు. బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నట్లు చెప్పి డబ్బులు కాజేస్తున్నారని, అసలు బ్యాంక్ వారు ఫోన్ కాల్స్ చేయడం ఉండదు. ఈ సైబర్ మోసగాళ్లు ఇలాంటివి చేస్తారు తప్ప బ్యాంక్ కు ఏలాంటి సం బంధం ఉండదని ఎస్ఐ అప్పారావు వివరాలు చెప్పుకొచ్చారు. కొంతమంది ఫోన్ లలో మెస్సేజ్ లు పెట్టి ఓటీపీ అడుగుతుంటారు. అలాంటి మీస్సేజ్ లు కూడా ఓపెన్ చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ సీసీ విచార్ మంచ్ & తెలంగాణ స్టేట్ కన్వీనర్ అయిన తుల అరుణ్ కుమార్, పలువురు స్థానిక యువకులు, డ్రైవర్లు, గ్రామస్తులు పోలీస్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## యువకులకు ఇచ్చిన హామీ నెరవేర్చిన బిఆర్ఎస్ వినాయకుడు



కడెం, జనవరి 13 (ప్రజా జ్యోతి )

మండలం లోని పెద్దూరు తండా యువకుల కోరిక మేరకు వాలిబాల్ కిట్ ను టిఆర్ఎస్వి ఆదిలాబాద్ మాజీ జిల్లా అధ్యక్షులు కొప్పుల నరేష్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ యువకులు శివ, పవన్, అని ల్ పాల్గొన్నారు.అలాగే పెద్దూర్ తండాలో ఇటీవలే మరణించి న సెరికల్చర్ & హార్టికల్చర్ ఉ ద్యోగి బిక్యానాయక్ కుమారు డు బిఆర్ఎస్ నాయకులు వే ణుగోపాల్ నాయక్ కుటుంబా న్ని బిఆర్ఎస్ వి మాజీ జిల్లా అధ్యక్షులు కొప్పుల నరేష్ ప రామర్శిం చారు.ఈ కార్యక్రమం లో గ్రామ యువకులు, బిఆర్ ఎస్ మండల అధికార ప్రతిని ధి కొల నరేష్ పాల్గొన్నారు.

## సమాజానికి ఉపాధ్యాయులే మార్గనిర్దేశకులు

### ఎస్టీయూ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ టౌన్ జనవరి, 13(ప్రజాజ్యోతి )

సమాజానికి ఉపాధ్యాయులే మార్గనిర్దేశకులు అని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.క్యాంప్ ఆఫీసులో స్టేట్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్లను సోమవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నేటిబాలురే రేపటి నవభారత జాతి నిర్మాతలు అని అన్నారు. వీరిని తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమన్నారు. అనంతరం ఎన్నో సంవత్సరాల నుండి నిర్మల్ జిల్లా ప్రజల చిరకాల కోరికైన రైల్వేలైన్ ను ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను ఎస్టియు జిల్లా కమిటీ ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యస్. భూమన్న యాదవ్, జె. లక్ష్మన్ రాష్ట్ర నాయకులు జుట్టు గజేందర్, గంగాధర్, ఇర్ఫాన్ శేఖ్, యం.శ్రీనివాస్, బి. వెంకటేశ్వర్ రావు, లక్ష్మి నారాయణ, ఖాలిద్ అహ్మద్, దిగంబర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## భీరవెల్లి ఉద్యోగ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి

నిర్మల్ టౌన్ జనవరి, 13(ప్రజాజ్యోతి )

సారంగపూర్ మండలం భీరవెల్లి ఉద్యోగ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయించాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రం లోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బీరవెల్లి ఉద్యోగ సంఘం నాయకులు శ్రీహరి రావు కి పూల బొకే ఇచ్చి శాలువ తో సన్మానించారు.అధ్యక్షులు గంగాధర్ రావు మాట్లాడుతూ సంఘ భవనం నిర్మాణం పూర్తిచేయుటకు నిధులు మంజూరు చేయించాలని కోరారు. సంఘ నాయకులు గంగా రెడ్డి ,లక్కడి శ్రీనివాస్ రెడ్డి ,లక్కడి శ్రీదేవి ,భాస్కర్ రెడ్డి , గణేష్,నర్సయ్య ,లతీఫ్,శ్యామ్ కుమార్ తదితరులు ఉన్నారు.



# అఖండ హరినామ మహా యజ్ఞోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే

### 2004లో నారాయణ బాబాని వామన్ నగర్ లో కలుసుకోవడం అదృష్టంగా భావిస్తున్నా

### నారాయణ బాబా ఆశ్రమాన్ని అభివృద్ధి చేస్తాం

### కుటుంబ సమేతంగా సోను మాత ఆశిర్వాదం తీసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్





ఆదిలాబాద్ బ్యూరో జనవరి 13, (ప్రజా జ్యోతి )

తలమడుగు మండలంలోని పల్సితాండ గ్రామంలో ఉన్న సంత్ శ్రీ నారాయణ బాబా ఆశ్రమంలో జరిగిన ఆలయ 29 వ వార్షికోత్సవం (అఖండ హరినా మ మహా యజ్ఞోత్సవానికి) ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి మహిళలు హారతి పడుతూ బా జా బజంత్రీ లతో ఘన స్వాగ తం పలికారు. అనంతరం ఎ మ్మెల్యే నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అ నంతరం కిషన్ మహరాజ్ ని ఎమ్మెల్యే ఘనంగా శాలువాతో సన్మానించారు. యూత్ సభ్యులు బోథ్ ఎమ్మెల్యే కి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ సోమవారం పుష్య పున్నమి చాలా శుభదిన మని, ప్రతీ ఏటా నారాయణ బాబా ఆశ్రమానికి ఇతర రా ష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వస్తారని, నారా యణ బాబా గతంలో వామన్ నగర్ లో ఉండే వారని, 2004 వ సంవత్సరంలో బాబాను మొదటిసారి కలిశామని గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే కి నారాయణ బాబా తో ఉన్న జ్ఞాప కాలను ఈ సందర్భంగా నెమ రు వేసుకున్నారు. ఆనాడు మాకు సర్వదర్శనం అదృష్టమ న్నారు. కచ్చితంగా ఆశ్రమాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మం డలాల నాయకులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో నాయిని సుదర్శన్

### పరిశీలనలో అధిష్టానం

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 13, (ప్రజా జ్యోతి )



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు ప్రముఖ రైతు నాయకుడు నాయని సుదర్శన్ ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేర కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూ డా నాయిని సుదర్శన్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. సాధారణ వ్యవసాయం కు టుంబం నుంచి వచ్చిన నాయి ని సుదర్శన్ బోథ్ అసెంబ్లీ ని యోజకవర్గం లోని అదిలాబా ద్ మార్కెట్ కమిటీ పరిధిలోని తాంసి మండలం మారుమూల కప్పర్ల గ్రామానికి చెందిన వా రు. సామాజిక సేవ చేయడం లో ఆయన కుటుంబం అన్నిర కాలుగా ముందుంటుంది. ప్రా థమిక విద్య స్వగ్రామంలో చ దివారు. పై చదువులు ఆదిలా బాద్ లోని ప్రభుత్వ డిగ్రీ కళా శాల లో డిగ్రీ పూర్తి చేశారు. విద్యార్థి దశ నుండి ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ స భ్యులుగా, పట్టణ ప్రధాన కా ర్యదర్శిగా, విశ్వబ్రాహ్మణ సంఘం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.ఆయన 1990 నుండి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా పని చేస్తు న్నారు.తాంసి మండల ఎంపి పి, జడ్.పిటిసి సభ్యులు అయి న కొడాల నారాయణ తో రాజ కీయంగా ప్రవేశం చేసిన సుద ర్శన్ గతంలో మంత్రిగా,శాసన సభ్యులు గా ఉన్న దివంగత చిల్కూరి రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నావంతు కృషిచేస్తునే ఉన్నారు.ఆదిలాబాద్ వ్యవసా య మార్కెట్ కమిటి, దడువా యి సంఘంలో లో ఆదిలాబా ద్ టౌన్ ప్రసిడెంట్ గా గత 7 సంవత్సరాలుగా, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా దడువాయి సం ఘం అధ్యక్షునిగా 11 సంవత్సరాలు, రాష్ట్ర కమిటీ లో ఉపా ధ్యక్షునిగా కొనసాగుతున్నారు. దడువాయి గా గత 31 సంవ త్సరాల నుండి పనిచేస్తు న్నారు సుదర్శన్ తనకున్న వ్యవసా య పనులు చేసుకుంటూనే ఒ క రైతుగా కొనసాగుతూ రైతు సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉంది. ఈ మేరకు ఆయ న ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి ఆశిస్తున్నట్టు తెలుస్తోంది.అన్ని విధాల వ్యవసాయదారుల సమస్యలు పూర్తి అవగాహన ఒక రైతుగా, ఒక దడువాయి గా, ఒక రైతు నాయకునిగా, రై తుల గురించి పూర్తి అవగాహ న ఉన్న సుదర్శన్ ఆదిలా బాద్ మార్కెట్ కమిటి చైర్మన్ పదవి ని ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధి ష్టానానికి విన్నవించి నట్లు తెలిసింది. గత సంవత్సర కాలంగా ఖాళీగా ఉన్న ఆదిలా బాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని అధిష్టానం భర్తీ చేయాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలే ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న అన్ని మార్కెట్ పదవులను దశలవారీగా అధి ష్టానం భర్తీ చేస్తుంది. అదిలా బాద్ జిల్లాలో కూడా సర్వసా ధారణంగా ఆదిలాబాద్ మినహ మిగతా అన్ని మార్కెట్ పదవుల భర్తీ పూర్తయ్యాయి. అదిలాబాద్ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని కూడా త్వరలో నే నియమించనున్నట్లు తెలుస్తోంది. అయితే అధిష్టానం ఈ నాయిని సుదర్శన్ పేరు ను ప రిగణలోకి తీసుకొని పరిశీలి స్తున్నట్లు సమాచారం. ఈ ప్రాం త రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా సుదర్శన్ పేరును ప్రాస్తావిస్తున్నట్లు తెలుస్తోంది.

## కంది శ్రీనివాసరెడ్డి ఇంట భోగి సందడి



ఆదిలాబాద్ బ్యూరో జనవరి 13, (ప్రజా జ్యోతి )

కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ని యోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి ఇంట సంక్రాంతి సందడి మొదలైంది. బోగి పండుగని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యు లు, వారి పిల్లాపాపలతో ఆనం దంగా గడిపారు.కంది శ్రీనివాసరెడ్డి తన సతీమణి కంది మౌ నా శ్రీనివాసరెడ్డి తో కలిసి తల్లి దండ్రుల ఆశీర్వాదం తీసుకు న్నారు. తమ పిల్లలకు బోగి పళ్లు పోసి వారిని ఆశీర్వదిం చారు. భోగ భాగ్యాలు, సిరి సంపదలతో వర్ధిల్లాలని దీవిం చారు.

## మాజీ ఎంపీ తో కంది ఆత్మీయ భేటి



ఆదిలాబాద్ బ్యూరో జనవరి 13, (ప్రజా జ్యోతి )

మాజీ ఎంపీ సోయం బాపురా వుతో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబా ద్ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీని వాస రెడ్డి సోమవారం ఆత్మీ యంగా భేటి అయ్యారు. బీజే పీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరి న తర్వాత మొదటి సారిగా సో యం బాపురావును ఆయన నివాసానికి కాంగ్రెస్ శ్రేణులతో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశా రు. శాలువాతో సత్కరించి పా ర్టీలోకి గ్రాండ్ వెల్‌కం చెప్పారు. చాలా అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఆయన వెం ట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకులు లోక ప్రవీణ్‌రెడ్డి, డేరా కృష్ణారెడ్డి, నరేష్ రెడ్డి, మైనార్టీ నాయకులు షకిల్, రఫీక్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా ఎన్.ఎస్ టీవీ క్యాలెండర్ ఆవిష్కరించిన 28వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అబ్దుల్ రఫీ



బెల్లంపల్లి, జనవరి 14(ప్రజాజ్యోతి)

ఎన్.ఎస్ టీవీ యాజమాన్యం రూపొందించిన 2025 క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం నిష్పక్షపాతంగా వీక్షకులకు వార్తలు అందిస్తున్న ఎన్.ఎస్ టీవీ న్యూస్ ఛానెల్ రూపొందించిన క్యాలెండర్ అద్భుతంగా ఉందన్నారు.తెలంగాణాతో పాటు అన్ని ప్రాంతాలలోని తెలుగు వీక్షకులకు ఛానల్ మరింత దగ్గరకావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్.ఎస్ టీవీ యాజమాన్యానికి, సిబ్బందికి, టీవీ వీక్షకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ పంపిణి కార్యక్రమం



బెల్లంపల్లి, జనవరి 13(ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లా ; తాండూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్టెం విష్ణుకళ్యాణ్ ఆధ్వర్యంలో శివాజీ నగర్ బెస్తవాడ యువకులకు క్రికెట్ కిట్ పంపిణి చేయడం జరిగింది యువత చదువు తో పాటు క్రీడా లో కూడా రాణించి చెడు దారి పట్టకుండా ఆరోగ్యం తో పాటు భవిషత్తు కూడా కాపాడుకోవడం లో తొడ్పాడుతుంది అన్నారు ఈ కార్యక్రమం లో తాండూర్ మండల అధ్యక్షులు ఎండి ఈసా, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ శంకర్, యువ నాయకులు పెద్దబోయిన రవి,సోషల్ మీడియా కో ఆర్డినటర్ దుర్గం మహేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా బచ్చ మోహన్ రావు నియామకం



నస్పూర్, జనవరి 13 (ప్రజాజ్యోతి):

మంచిర్యాల జిల్లా పిఆర్టి యుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బచ్చ మోహన్ రావును ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఆదివారం సాయంత్రం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి ఆధ్వర్యంతలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ, నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ప్రధాన కార్యదర్శి పదవి అప్పగించిన రాష్ట్ర అధిస్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు.

# ఆసుపత్రి వద్ద ఆకులు తింటు కార్మికులు నిరసన





బెల్లంపల్లి, జనవరి 13(ప్రజాజ్యోతి)

బెల్లంపల్లి 100పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద కార్మికులు ఆకులు తింటూ సీఐటీయూ అధ్వర్యంలో నిరసన చెయ్యడం జరిగింది. కార్మికుల నిరసనకార్యక్రమానికి సీపీఎం మద్దతు.ఈ సందర్భంగా అబ్బోజు రమణ,దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ...ఆసుపత్రిలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గతంలో పలుమార్లు అధికారుల ద్రుష్టికి తీసుకెళ్లిన పరిష్కరం చెయ్యలేదు.గత 5 నెలలుగా వేతనాలు రాకపోవడం, పీఎఫ్ పేరుతో కోత విధించిన డబ్బులు కార్మికుల ఖాతాలో జమ చెయ్యడం లేదు.యూనిఫాం,గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదు అందుకే కార్మికులు ఆందోళన బాట పట్టడం జరిగింది.అదే విదంగా కార్మికులకు చెల్లించాలిసిన పీఫ్,ఈఎస్.ఐ కోత విదిస్తున్న కార్మికుల ఖాతాల్లో జమ చెయ్యడం లేదు.వేతనాలు చెల్లింపులో కూడ అక్రమాలకు పాల్పడడం జరుగుతుంది.వెంటనే ఏజెన్సీని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి.ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న కాంట్రాక్టర్ పైన క్రిమినల్ కేసు పెట్టాలి.జిల్లా అధికారులు స్పందించి పెండింగ్ లో ఉన్న 5 నెలల వేతనాలు చెల్లించాలి. ప్రతి నెల మొదటి వారంలో జీతాలు ఇప్పించాలి.పై సమస్యలు పరిష్కారం కానీ యెడల జనవరి 20 న ఛలో మంచిర్యాల కలెక్టరేట్ ధర్నా చేపట్టడం జరుగుతుంది. ధర్నాకు మద్దతు తెలిపిన సంకె రవి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కోత విధించిన పీఫ్ డబ్బులు కార్మికుల ఖాతాల్లో జమ చేయాలి,యూనిఫామ్, ఐడి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో దూలం శ్రీనివాస్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి,చల్లూరి దేవదాస్ సీఐటీయు బెల్లంపల్లి మండల కన్వీనర్ మరియు ఆసుపత్రి వర్కర్స్ పాల్గొన్నారు.

## కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### కన్నెపల్లి ఎస్సై గంగారాం

బెల్లంపల్లి, జనవరి 13(ప్రజాజ్యోతి)



కోడిపందేలు, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కన్నెపల్లి ఎస్సై గంగారాం హెచ్చరించారు. సోమవారం గతంలో కోడిపందెం నిర్వహిస్తూ పట్టుబడిన నలుగురిని గొలుసుల మహేందర్, కారెం రాజేష్, బాగాల మల్లేష్, గాజిరెడ్డి వెంకటేష్ లను డిప్యూటీ తహసీల్దార్ జోగయ్య ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై గంగారాం మాట్లాడుతూ... సంక్రాంతి సందర్భంగా ఎవరైనా కోడి పందేలు, జూదం, గుండాట లాంటివి ఆడితే సహించేది లేదని అన్నారు. అలాంటి కార్యకలాపాలను ప్రోత్సహించినా చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకల పేరుతో గుంపులుగా చేరవద్దని కోరారు. ఎక్కడైనా కోడిపందేలు, జూదం ఆడుతుంటే డయల్ 100, నంబర్ కు సమాచారం అందించాలని సూచించారు.

## యువకుడి పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్



ఆదిలాబాద్ బ్యూరో జనవరి 13, (ప్రజా జ్యోతి)

అనిల్ జాధవ్ గెలిస్తే పాదయాత్ర చేస్తానని ఓ యువకుడు మొక్కు తీర్చుకున్నాడు. నెరడి గొండ మండలంలోని దన్నూర్ (బి) గ్రామానికి చెందిన పవర్ దత్త అసెంబ్లీ ఎన్నికల్లో బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా అనిల్ జాధవ్ గెలిస్తే దన్నూర్ (బి) నుంచి కైలాష్ టెక్డి వరకు పాద యాత్ర చేస్తానని మొక్కుకున్నారు. అనిల్ జాదవ్ బోథ్ ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించడంతో ఇక ఆ మొక్కును తీర్చడం కోసం సోమవారం పాదయాత్రగా బయలు దేరాడు. ఈ పాద యాత్రను ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ద్వారా ప్రారంభించుకొని మొక్కును తీర్చుకోవడానికి పాదయాత్రగా బయలు దేరారు. దత్తాని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శాలువాతో సన్మానించి పాదయాత్రను ప్రారంభించారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణి



బెజ్జూర్ జనవరి 13 (ప్రజాజ్యోతి):

బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన కావిడే సుమలత రమేష్ కు సీఎం సహాయ నిది నుంచి మంజూరైన చెక్కును శ సిరిపూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు సోమవారం లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి బిజెపి నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామల తిరుపతి, మెస్రం రాజారాం ,అన్నారం తిరుపతి, ఏలేశ్వరం రమేష్ ,పొన్న ప్రవీణ్, ఆచార్యులు ఎర్రోజు శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా గోదాదేవి సమేత రంగనాథుని కళ్యాణం



జన్నారం, జనవరి 13 (ప్రజా జ్యోతి న్యూస్)

జన్నారం మండలంలోని పోన్కల్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో గోదాదేవి సమేత రంగనాథుని కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.పండుగను పురస్కరించుకొని సోమవారం ఉదయం ఆ దేవాలయంలో ఉన్న స్వామి, అమ్మవార్ల విగ్రహాలను వేద పండితులు ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం తరం దేవాలయం ఆవరణలో గోదాదేవి సమేత రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పొనకల్ పట్టణం తో పాటు పరిసర గ్రామాల నుండి ప్రజలు భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.